# కేసీఆర్ అచ్చినంకనే ఎదిగినం



## ఈ ఒక్కసారి పుట్ట మధన్ననే గెలిపిద్దాం

- డెబ్బై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మనకు ఏం చేయలె
- అప్పుడు రైతుబంధు లేదు, సాగునీరు లేదు
- ఇప్పుడు రైతుబంధు, రైతుబీమా అత్తున్నది
- కరెంట్ అచ్చంది.. వాటర్ అచ్చింది
- రంది లేకుండా సాగు చేసుకుంటున్నం
- తోడబుట్టిన అన్నే పదివేలు ఇత్తలేడు.. సీఎం సారు కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు ఇత్తున్నడు
- శ్రీధర్‌బాబును చిన్నప్పటి సంది జూత్తున్న
- ఆయన చేసిందిలేదు.. పోయింది లేదు
- పెంచికల్ పేట్‌లో మహిళా రైతు అనవేన రమ్య భావోద్వేగం

మంథని, నవంబర్ 23: తెలంగాణ ప్రజలు చైతన్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు తెలంగాణ ప్రభుత్వ పథకాలు, రాష్ట్రం వచ్చిన తర్వాత పెరిగిన జీవన ప్రమాణాలు, కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను నిర్మొహమాటంగా కుండబద్దలు కొడుతున్నారు. ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ తన ప్రసంగాల్లో రాయేదో.. రత్నమేదో చూడాలని, అభ్యర్థి ఏవరో.. అభ్యర్థి వెనుక పార్టీకున్న చరిత్ర ఏందో చూసి ఓటేయాలని, ఇంటికి వెళ్లి చర్చపెట్టాలని చేసిన సూచనతో ప్రజలంతా స్ఫూర్తి పొందుతున్నారు. కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటకు చెందిన అనవేన రమ్య అనే మట్టి బిడ్డ భావోద్వేగంతో నిష్కల్మషంగా తన అభిప్రాయాలను వెల్లడించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు తరపున గురువారం పెంచికల్‌పేటలో నాయకులు ప్రచారం చేయగా, ఆమె అక్కడకు వచ్చి ఉద్వేగపూరితంగా మాట్లాడారు. డెబ్బై ఏండ్ల కాంగ్రెస్ పాలన, పదేండ్ల కేసీఆర్ పాలనను పోల్చి చెప్పారు. అప్పుడు పడ్డ కష్టాలు, ఇప్పుడు అమలవుతున్న పథకాలను ఏకరువుపెట్టారు. ఆమె మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మహిళా రైతు రమ్య మాటల్లోనే..'అరవై, డెబ్బై ఏండ్లు పాలించింది కాంగ్రెస్ పార్టీ.. కానీ మనకు నీళ్లు లేవు. రైతుబంధు లేదు. బీమా లేదు. నీళ్ల ప్రాబ్లం చేయవట్టి కొన్ని వేల ఎకరాల భూములు బీళ్లున్నయి. అప్పుడు ఎవరు చూడ లేదా? ఇప్పుడు శ్రీధర్‌బాబు కావాలే.. శ్రీధర్‌బాబు కావాలే అన్ని కొన్ని ఊళ్లల్లో అంటున్నరు. మా ఊరు గురించి కాదు. మా ఊరు మొత్తం బీఆర్‌ఎస్సే ఉన్నది. కాకపోతే టీవీ చానెళ్లు అన్ని సూత్తున్న. రోజూ వింటున్న. నేను, మా ఆయన, మా ఇద్దరు పిల్లలు మొత్తం నలుగురం కలిసి 30 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేసినం. పోయిన సంవత్సరం 40 ఎకరాలు సాగు చేసినం. మాకు తొమ్మిదెకరాలు సొంత భూమి ఉన్నది. కేసీఆర్ పదవిలోకి వచ్చిన తర్వాత వాటర్‌తో వ్యవసాయంలో మేం ఇంకా ఎదిగి పోయినం. పుట్ట మధన్నను గెలిపియ్యాలి. ఒక్కసారి గెలిపించి చూద్దాం. పుట్ట మధన్నను గెలిపిద్దాం. మా అమ్మ వాళ్ల ఊరు ముత్తారం మండలం మైదంబండ. మేం చిన్నప్పటి సంది శ్రీధర్‌బాబు చూస్తన్నం. కాకపోతే శ్రీధర్‌బాబు చేసిన పనేం లేదు. ఇప్పుడు కేసీఆర్ పది సంవత్సరాల నుంచి రైతు బంధు, రైతు బీమా, నీళ్లు అన్ని ఇస్తండు. ఇవ్వన్ని చేసినప్పుడు మనం కేసీఆర్‌ను, పుట్ట మధును ఎందుకు గెలిపించద్దు. కొంచెం ఆటో.. ఇటో ఉన్నది. ఒక్కరు కొట్లాడితే అచ్చేది కాదు, అందరు కొట్లాడాలి. అన్ని కుటుంబాల సహాయ సహకారం ఉండాలి. అదే కర్ణాటక రాష్ట్రమంతా ఎట్ల కనపడుతంది అన్న. బీజేపోల్లు అని అస్తండ్లు 100 రూపాయలు ఇచ్చి తిరుగుతండ్లు. ప్రధాన మంత్రి మోడీ ఏం చేసిండు అన్న అస్సలు. దాని గురించి నేను తర్వాత కూడా మాట్లాడుతా కానీ, ఇప్పుడైతే మధన్న గెలువాలన్న అంతే' అంటూ ప్రసంగాన్ని వినిపించింది. ఆ తర్వాత బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు 'జై బీఆర్‌ఎస్' 'జై కేసీఆర్' 'జై పుట్ట మధన్న' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భావోద్వేగపూరితంగా రమ్య మాట్లాడిన తీరు ప్రతిఒక్కరినీ ఆలోచింపజేసింది.

### పుట్ట మధన్నకు ఎందుకు ఓటేయద్దు

ఇంట్ల పెండ్లయితే మన అన్నే 10వేల రూపాయలు పెడుతలేడు. కేసీఆర్ కల్యాణలక్ష్మి కింద మనకు ఇద్దరు ఆడపిల్లలుంటే 2,16,000 ఇస్తండు. ఒక చీర కావాలంటే దొరకదు. కానీ, 10 చీరలు తీసుకున్నం. పక్కింటోళ్లే మనకు 100 రూపాయలు కూడా సాయం చేయరు. పెద్ద మనుషులు ఎవరైన చనిపోతే ఐదు రోజుల్లో ఐదు లక్షల రూపాయలు ఆడ పెట్టి పోతున్రు. మనం పుట్ట మధన్నకు ఎందుకు ఓటేయద్దు. ఓటు వేయలేదంటే మన ప్రాణం పోయినట్టే. మా ఇంట్లో ఇద్దరు పిల్లలు, నా భర్త, నాది కలిపి నాలుగు ఓట్లు, మా కుటుంబం మొత్తం 12 ఓట్లు ఉన్నయి. మాయి మొత్తం పుట్ట మధన్న ఓట్లే. నాకు అవకాశం ఇస్తే కేసీఆర్ దగ్గర కూడా మాట్లాడేదాన్ని. అందుకోసం నేను ఆవేశం ఆపుకోలేక మంథనికి పోయిన. సర్పంచ్ గారితో మాట్లాడిన. మనం ఓటు వెయ్యాలి. ఈ సారి కచ్చితంగా పుట్ట మధన్నను గెలిపియ్యాలి.

**- రైతు అనవేన రమ్య**

# గడప గడపకూ వెళ్లండి

- సర్కారు పథకాలను వివరించండి
- ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- బీఆర్‌ఎస్‌లో చేరిన గిరిజన యువకులు



మంత్రి ఈశ్వర్ సమక్షంలో చేరిన యువకులు

ధర్మారం, నవంబర్ 23: 'కార్యకర్తలు గడప గడపకూ వెళ్లండి..పథకాలను వివరించి పార్టీ విజయానికి కృషి చేయండి.' అంటూ ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం ధర్మపురిలోని పార్టీ ఆఫీసులో ధర్మారం మండలంలోని నాయకంతండా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు భూక్యా బాలు నాయక్, నునావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గిరిజన యువకులు, స్వచ్ఛంద యూత్ సభ్యులు భూక్యా అంజయ్య, పల్లపు దేవరాజు, బానోతు గంగరాజు, నునావత్ అంజనాయక్, భూక్య మల్లేశ్ నాయక్, బానోతు సంతోష్ నాయక్, దీకొండ అనిల్, బానోతు శేఖర్ నాయక్, భూక్యా అజయ్ నాయక్, భూక్య గణేశ్ నాయక్, భూక్య వెంకటేశ్ నాయక్, నునావత్ మల్లేశం నాయక్, నునావత్ రాజు నాయక్, నునావత్ తిరుపతి నాయక్, భూక్యా తిరుపతి నాయక్, భూక్యా మధునాయక్ బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి ఈశ్వర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లడగాలని సూచించారు. తనను గెలుపునకు కృషి చేయాలని, కష్టపడ్డవారికి ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చారు.

# చెయ్యికి ఓటేస్తే కరెంట్ ఖతమే

- ఆరు గ్యారెంటీలను నమ్మి ఆగం కావద్దు
- చేసిన అభివృద్ధి, అందిన పథకాలను చూడండి
- కారు గుర్తుకు ఓటేసి దీవించండి
- పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- ఓదెల మండలంలో ముమ్మర ప్రచారం

ఓదెల, నవంబర్ 23: చెయ్యికి ఓటస్తే ఉచిత కరెంట్ పోయి ఉత్త కరెంటే దిక్కవుతుందని పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఉద్ఘాటించారు. 'హస్తంపార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మి ఆగం కావద్దు..చేసిన అభివృద్ధి, అందిన పథకాలను చూసి బీఆర్‌ఎస్‌ను ఆదరించాలి.' అని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. గురువారం ఓదెల మండలం గుంపుల, భీమరిపల్లి, కొమిరె, అబ్బిడిపల్లి, నాంసానిపల్లిలో, గోపరపల్లి, హరిపురం గ్రామాల్లో గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, మహిళలు పూలమాలలు, మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ 2014 కంటే ముందు, తర్వాత గ్రామాలు ఏట్లా అభివృద్ధి చెందాయో గమనించాలని ప్రజలను కోరారు. గతంలో గ్రామాల్లో మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడ్డ విషయం మరవద్దున్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో వచ్చిన తర్వాతే రాష్ట్రం, పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరిగినట్లు వివరించారు. నిరుపేదల అభ్యున్నతికి కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ, కుల సంఘాలకు నిధులు ఇచ్చి ఆదుకున్నది సీఎం కేసీఆరేనని వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కూడా గ్రామాలకు లింకు రోడ్లు, సీసీ రోడ్లు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి తెచ్చామని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ మళ్లీ వస్తే మరింత అభివృద్ధితో పాటు పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు జరగనున్నట్లు తెలియజేశారు. రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి ద్వారా పేద మహిళలకు రూ. 3 వేలు, రైతు బంధు, పింఛన్లు పెరుగుతాయని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. గుంపుల, నాంసానిపల్లి, భీమరిపల్లిలో పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ గంట రాములు, ఎంపీపీ కునారపు రేణుకాదేవి, ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఆళ్ల రాజిరెడ్డి, ఆకుల మహేందర్, ఏఎంసీ డైరెక్టర్ అమ్ముల భిక్షపతి, మ్యాడగోని శ్రీకాంత్, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్‌ఎస్ నేత నల్ల మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు తిప్పారపు చిరంజీవి, కల్లెపల్లి సరిత– రవి, ఒజ్జె కోమలత–శ్రీనివాస్, పో తుగంటి రమ– రాజుగౌడ్, కర్క మల్లారెడ్డి, గుండేటి మధు, ఎంపీటీసీ ఐరెడ్డి సరోజన– కిషన్‌రెడ్డి, నాయకులు ఉప్పుల సంపత్‌కుమార్, మడ్డి శ్రీనివాస్‌గౌడ్, రాజుల కిషన్, భీమరి న ర్సయ్య, రాపర్తి మల్లేశ్‌గౌడ్, మాట్ల రాజయ్య, చదువు శ్రీనివాస్‌రెడ్డి, పల్కల నర్సింహరెడ్డి, శనవేన మొండయ్య, గంగిశెట్టి ప్రభాకర్, వీరవేని నాగరాజు, నేదురు మహేష్, తంగెళ్ల రాజు పోలపెల్లి బుచ్చిరెడ్డి, జంగ రాజిరెడ్డి, మద్దనవేని రవి, కాశవేని నరేష్, కర్ర మహేందర్‌రెడ్డి, రాకేష్ పాల్గొన్నారు.




ఓదెల: కొమిరెలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

# టెంట్‌హౌజ్ యజమానుల సంక్షేమానికి కృషి

- బీఆర్‌ఎస్ రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ నవంబర్ 23: టెంట్ హౌజ్ యాజమానుల సంక్షేమానికి కృషి చేస్తానని రామగుండం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు మేడి సదానందం ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు సమక్షంలో కాలనీకి చెందిన టెంట్‌హౌజ్ అసోసియేషన్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకరంతో టెంట్‌హౌజ్ ఓనర్లు అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బీజేపీ నాయకురాలు తిప్పరవేని స్వరూపాసదానందం పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టెంట్‌హౌస్ యూనియన్ అధ్యక్షుడు రమణాచారి, ఆడెపు శ్రీనివాస్, నేతుల రాజయ్య, ఎండీ జీయోద్దీన్, బూస నాగేష్, సాగర్, మల్లేష్, వంశీ, శ్రీనివాస్, కనకయ్య, శేఖర్, నరేష్, జగన్, మహేష్, మురళీకృష్ణ, సతీశ్, అనిల్, చందు తదితరులు ఉన్నారు.



కోరుకంటి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న టెంట్‌హౌజ్ యజమానులు